

శేషశాయి ఉద్యోగంలో చేరిన మొదటి రోజు అది. పరిసరాలు క్రొత్త. పనితో పరిచయంలేదు. ఏమిటో కంగారుగా ఉంది అతనికి.

కొంతసేపటికి తోటివాళ్ల పలకరింపులతో కొంత ధైర్యం కల్గి బెరుకుతనం పోయింది. హెడ్‌క్లర్క్ ఒకసారి పిలిచి అతని తత్వం గ్రహించుకొని ప్రోత్సాహపరచి కర్తవ్యబోధచేసాడు. శేషశాయి మధ్యాహ్నానికి కొంత అలవాటుపడ్డాడు!

లేడీ టైపిస్టు అతని టేబిలు దగ్గరకి వచ్చింది. కంగారుగా చూసాడతను.

ఆమె కళ్లు నవ్వుతున్నాయి. అందమైన పలువరుస పసిడినవ్వులు విరజిమ్ముతోంది. అరవిందంలాంటి ముఖంమీద మురిపించే ముంగురులు. అందానికి తగ్గ ఆధునికాలంకరణ...ఆ సౌందర్యాన్ని కన్నులవిందు చేసుకోవాలని ఎవరి కనిపించదు?

పాతికేళ్ల పసిడియవ్వనంతో వలుగాకుల పరిహాసాల నడుమ అవివాహితగా ఉద్యోగినియై నిలబడి నెగ్గుకు వస్తున్న పడతులకు ముచ్చుతునక!

'నేను అనూరాధను మీరు శేషశాయి కదూ!' ఆమె అందంగా నవ్వింది.

ఆ పేరు ఎక్కడో ఎప్పుడో విన్నట్లనిపించింది. తానెంతమంది అనూరాధల్ని చూడలేదు! వారిలో ఈమె ఒకామె కావచ్చు.

'అవును' సిగ్గుగా నవ్వాడు అతను

'ఈ ఫైలు అర్జంటుగా పుటప్ చేయమని మేనేజరు చెప్పారు.'

'అలాగే!'

ఆమె మందహాసంతో తన సీటువైపు వెళ్లిపోయింది.

పులకించిన మనస్సుతో ఫైలు విప్పాడు శేషశాయి అరగంటలో ఆ పని పూర్తిచేసి మేనేజరుకి పంపాడు. మరో పావుగంటకి అనూరాధ టైప్ చేసిన కాగితాలతో అతని దగ్గరకివచ్చి, 'మీరు క్రొత్తఅయినా పని బాగా చేసారని మేనేజరు మెచ్చుకున్నారు. విష్‌యు ఎవ సక్సెస్!' అన్నది.

'థేంక్యూ!' అతని కానందంతో గుండెలు పగిలిపోతున్నాయి. ఆమె వెళ్లినవైపే కొన్ని క్షణాలవరకు ఉత్సాహంగా చూస్తూండిపోయాడతను.

ఎవరో ప్రక్కన నవ్వినట్లయి ఉలిక్కిపడ్డాడు. చూస్తే ప్రక్కసీట్లోని గుమాస్తా నరసింహం వెకిలిగా నవ్వు పులుముకున్న ముఖం కనిపించింది. అప్పుడే పరిసరాలెలా వున్నాయో శేషశాయికి అర్థమయింది. తల వంచుకొని తన పనిలో నిమగ్నుడైపోయాడు.

ఆ సాయంత్రం గదికోసం అన్వేషణ ప్రారంభించాడు శేషశాయి. రెండుగంటలసేపు తిరిగితే అతనికి ఎదురైన ప్రశ్నలు మతిపోగొట్టాయి.

'పెళ్లయిందా?...బ్రహ్మచారులకు మా ఇళ్లల్లో గదు లెలా దొరుకుతాయి.'

'జీత మెంత?...మీ ఆఫీసరునుంచి సర్టిఫికెట్ తెచ్చారా?'

'మీ దే వూరు?...మీ కిక్కడ తెల్సినవాళ్లెవరెన్నా వున్నారా?'

'మీకు సినిమాలు చూసే అలవాటుందా? ...రాత్రి పది గంటలకి ముందే ఇంటికి రాగలరా?...'

'మీ కెంతమంది స్నేహితు లున్నారు?... వాళ్ళకు వేరే గదులున్నాయా?'

ఇల్లుగలవాళ్ళు ఏ సంకోచమూ లేకుండ—బొత్తిగా తన్ను కుర్రవాడినిచేసి ఇలాంటి ప్రశ్నలు వేస్తుంటే శేషశాయికి చిరెత్తుకు వచ్చింది. అసలు గది గురించి అన్వేషించటమే మానేద్దామనుకున్నాడు. కాని, రోజుకు మూడు రూపాయిలిస్తూ ఎంతకాలం హోటలుగదిలో ఉండగలడు?

'ఉద్యోగమైతే దొరికిందికాని ఈ నగరంలో నిలువనీడ దొరకలేదు. ఆ అశాంతితో అతను పరధ్యానంగా వున్నప్పుడు–తన టేబిలుమీద మునివ్రేళ్లతో ఎవరో శబ్దం చేసేసరికి ఉలిక్కిపడ్డాడు శేషశాయి.

ఎదురుగా మధుర మందహాసాలు చిలికిస్తోంది అనూరాధ. 'ఏమిటో—దీర్ఘాలోచన!'

'ఆ! ఆ!...ఏంలేదు.' అతను తడబాటుతో సిగ్గుగా నవ్వాడు.

'ఇప్పటి మీ ముఖం చూస్తుంటే మిమ్మల్ని ఎప్పుడో ఎక్కడో చూసినట్లనిపిస్తోంది.' అన్నది ఆమె సాలోచనగా.

'అవును. నాకూ అలానే అనిపిస్తోంది.' అప్రయత్నంగా అన్నాడతను.

'మీ దేవూరు.'

'గుంటూరు.'

'ఈ వూరు రావటం ఇదే మొదటిసారా?'

'అవును.'

'ఎక్కడుంటున్నారు.'

'హోటల్లో. గది ఇంకా దొరకలేదు.'

'ఒంటరివాళ్ళకు దొరకటం కష్టమే!' అని నవ్వింది అనూరాధ.

అతనూ నవ్వాడు. 'నిజమే ననుకోండి. కాని, కొందరు వేసే ప్రశ్నలు మరీ వెగటుగా వుంటాయి. నా జీతానికి, కేరక్టరుకు సర్టిఫికెట్లు ఇమ్మన్నారు.. రాత్రి పది దాటకుండా పడుకోవాలిట స్వంత అక్కచెల్లెళ్లు వచ్చినా గదికి తీసుకురాకూడదట.. ఇంక ఆ నిబంధనలకి అడ్డూ అదుపూ అంటూ లేవనుకోండి...పచ్చే ఉద్దేశ్యం లేనివాళ్ళు ఎన్నయినా అడుగుతారు.'

ఆమె సొగసుగా నవ్వింది. 'వాళ్ళు అలా అడగటానికి కారణాలు లేకపోలేదు. రెండు మూడు నెలలయినా అద్దె ఇవ్వనివాళ్ళు, ఆడపిల్లల వెంటబడేవాళ్ళు, చెల్లెలనో—అక్కలనో చెప్పి ఏ అమ్మాయినో గదికి తీసుకొనివచ్చి అసభ్యపు పనులు చేసేవాళ్ళు, పగలనక రాత్రనక తిరిగితిరిగి గదికి వచ్చి పెద్దగా అరుస్తూ మాట్లాడేవాళ్ళు—ఇలాంటి ఆల్లరిమూకతో విసిగెత్తిపోయారు ఇల్లుగలవాళ్ళు.'

శేషశాయి ముఖం ఎర్రబడింది. 'అందర్నీ రంగుటద్దాలలో చూస్తే ఎలా?'

'అందుకనే తెలిసినవాళ్లద్వారా గదికి ప్రయత్నించుకోవాలి. మీరు చాల బుద్ధిమంతులని ఇల్లుగలవాళ్ళకు చెప్పేవాళ్ళు కావాలి.' ఆమె నవ్వుతూ అన్నది.

'మీరే ఇల్లుగలవాళ్లనుకొని నాపై మీ అభిప్రాయ మేమిటో చెప్పండి.' అతనూ నవ్వుతూ అడిగాడు.

'ఏమో! ఒక్కరోజులోనే తెలుస్తుందా!'

ఆమె కవ్వించటంతో అతనికి హుషారు కల్గింది. 'మీలాంటి తెలివైనవాళ్ళకి ఒక్క నిమిషం చాలు.'

'పర్వాలేదు. దారిలో పడ్డారు.'

'పాస్తపదీనం—అన్నారుగా పెద్దలు.'

'ఇంతకీ వచ్చిన పని మర్చిపోయాను. ఈ ఫైలు అర్జంటుగా పుటప్ చేయమన్నారు మేనేజరుగారు.' అని చెప్పి వెళ్ళిపోయింది అనూరాధ.

పక్కసీట్లోని నరసింహం సంకేతంగా దగ్గేసరికి ఉలిక్కిపడి అటు చూసాడు శేషశాయి. నరసింహం వెకిలిగా నవ్వుతున్నాడు. తలత్రిప్పుకొని తన ఫైళ్లలోకి దృష్టి మరలించుకున్నాడు శేషశాయి.

రీసెస్‌లో అతను సీట్లోంచి లేవబోతుంటే నరసింహం దగ్గరగా వచ్చి 'రండి. కేంటీన్‌కి వెళ్ళొద్దాం...' అన్నాడు. సభ్యతకోసం వరేనన్నాడు. టిఫిను టిక్కట్లు తానే కొన్నాడు నరసింహం. ఆఫీసు కబుర్లు అవి అయినాక రిక్రియేషన్ క్లబ్బుకి ప్రక్కగా వున్న వేపచెట్టు క్రిందకు తీసుకువెళ్ళాడు. కేంటీన్లో త్రాగిన టీ ఇంకా పెదవులమీద కమ్మగా రుచిస్తోంది. పిగరెట్లు వెలిగాయి.

'నేను మీకంటె పెద్దవాడిని. మీ మేలుకోరి ఒక సలహాయిస్తాను—ఏమీ అనుకోను అంటే!' నాందిగా మొదలుపెట్టాడు నరసింహం.

తెల్లబోయాడు శేషశాయి 'మీరనేదేమిటో...'

'...చెప్తాను. అనూరాధ మీకిదివరకు తెలుసా!' నొసలెగరేసాడతను.

'అబ్బే! నాకు తెలియదు.'

'మరి ఎక్కడో చూసినట్లు వుందని ఆవిడంటే మీరూ ఆమాటే అన్నారుగా!'

'ఏమిటో అలా అనిపించింది.'

'మరి అక్కడేవుంది కిటుకు! ఆమెను చూసినట్లు అనిపించటం మీ జ్ఞాపకశక్తి లోపంకాదు. మీమీద ఆమె చూపిన ప్రభావం!'

'...ప్రభావమా!'

'మరోమాట కావాలంటే మత్తుమందు.'

'మీరనేది...'

'...అర్థంకావటంలేదంటావు. అంతేనా?' సంబోధన మార్చేసాడు నరసింహం. స్థాణువులా నిలబడిపోయాడు శేషశాయి.

'అనూరాధ విషయం నీకు తెలియదు. ఆమె అందం చూసాక పిచ్చెక్కని మొగాడు లేడు. ఆమె వలనుంచి తప్పించుకున్నవాడూ లేడు. ఆమె కళ్లల్లో అయస్కాంత ముందయ్యా.'

'నన్ను గజిబిజి చేస్తున్నారు మీరు,'

'కాదు. చిక్కుకుంటే శ్లేష్మంలో పడ్డ ఈగలాగ గిజగిజలాడతావని చెప్తున్నాను. అందులో ఎర్రగా బుర్రగా ఉన్నావుకూడ.'

అసహ్యమనిపించాయి అతని మాటలు. 'మరి, మీదంతా స్వానుభవం కాదుకదా!' అని అమాయకంగా ముఖంపెట్టాడు శేషు.

నరసింహం ముఖం నల్లగా మాడిపోయింది. అయినా, కొరుకుడుపడని వ్యక్తి. 'అన్నమాటే! నాదగ్గర ఆవిడ పప్పులుడకలేదు. అందుకనే నేనంటే ఆవిడకు కోపం ...ఆవిడకా బోలెడంతమంది స్నేహితులు. ఆ కళ్లల్లోను అంత ఆకర్షణ వుందిమరి.'

శేషు అతన్ని ఆపాదమస్తకం పరికించాడు. అసలే నల్లగావుండే నరసింహం ఇప్పుడు మరీ వికృతంగా ఉన్నాడు. మనిషన్నవాడు నిలువునా ఎంత విషం దాచుకోగలడో అంతా వెళ్ళగక్కుతున్నాడు.

'మీ సలహాకి కృతజ్ఞుడిని.'

'నీకు గది దొరకలేదనికదా ఆవిడతో చెప్తున్నావు ఆ భారం నాకొదిలెయ్యి. నేను రేపటెల్లుండిలో చూస్తాగా!'

'మంచిదండి.'

ఇద్దరూ విడిపోయారు. తన సీట్లోకి పోయి కూర్చున్నాడు శేషశాయి. ఓ పావుగంట పోయాక ఏదో చెప్పు చేయవల్సిన కాగితాలువుంటె అనూరాధకు పంపాల్సి

## లిటిల్ క్విజ్ నెం 24
### 17 శ్లోకాలకు తెలుగు అనువాదం

1. కేవలం వినోదార్థం/పాప పరిహారార్థం అగ్నిపరీక్షలకు గురియగుట రక్తము స్రవించే పాదములతో తీవ్రమైన అత్యుగ్ర పథములను త్రొక్కే మానవుడు ఎక్కడున్నాడు!
2. ఎక్కువ ప్రాపంచిక అనేక విషయములపట్ల ఉండే/ఉండగోరే జనులకు ఎప్పటికీ అంతరంగిక చింతన కలుగజాలదు.
3. మానవుడు దేవునితో ప్రవర్తించే టాప్స్పష్టమును/సాన్నిహిత్యము గలిగియున్నాడు.
4. మానవ ఆత్మ ఆసక్తిగల ప్రేమను అశించుచూ సుప్రకృతమానం/స్వాంతమనోమయమును.
5. మానవులు కేవలం స్వీయ ప్రయోజనముగానే పాటుపడుచున్నారంటే మానవస్వభావమందును మరియు మానవుని నియతి/మానవతయందు విశ్వాసము వారికి లేదని తేటతెల్లమగుచున్నది.
6. మితిమీరిన యవ్వనము మరియు స్వతంత్రమును/జ్ఞానమును కోరేయడల, పీడించువడు తప్ప ప్రపంచంలో మరేదీ యువునిస్సి ఏమి ఇమకూర్చజాలదు.
7. జీవితమును స్వేచ్ఛయింగా/న్యాయబద్ధంగా ఉండగలిగేవి సౌందర్యము, సహనము.
8. నిండైన ఆధ్యాత్మిక జీవితమును గడిపే మానవుని ప్రశ్నలు ఏవి అపూర్వ్యాలను ఒట్టే మరియు ఎవమాత్యము/స్వమతము ఒట్టే గుణములు గణించాగను.
9. ఎప్పు ప్రాణులను తానే యనియు జీవరాసు లన్నియు తనలోనే వున్నట్లు భావించే వ్యక్తి వాన్ని ద్వేషించగలడు/హానిపరచగలడు లేక మరియొకరిని నించుగలడు?
10. స్వాతంత్ర్య భావము, నీ మాతృదేశ భక్తిభావము, సాహసత్వం/సమాజము నిమిత్తం త్యాగభావము — ఇవి ఆదర్శములు.
11. జీవనమునకు, సాంఘిక మరియు నైతిక/ధార్మిక అభ్యుదయానికి సాధనమైన భాష ఆవశ్యకమైనది.
12. మనమందరము ఆకలిగొని, దప్పిగొనియున్న మరియు ఆపేక్షించే/అలసటగల జీవులము.
13. విషయమునుగురించియైనా సత్యమును కనుగొనేనిమిత్తం గొప్ప కవులను/యోగులను దర్శించలేము. వారు సామాన్యమానవులకంటె ఎక్కువ దూరదృష్టి, సుజ్ఞానం గలిగియుందురు.
14. మానవుడు వివేకం/సామాజికత గలవాడు గనుక దేశవ్యవహారములందు తెలివిగా తోడ్పడేవిధముగ అతనికి విద్యాభ్యాసమును సమకూర్చవలెను.
15. ముక్తి మన హక్కు అని వాదించుటకు అర్హతను కలిగించే మహనీయమైన/సర్వోత్కృష్టమైన విలువ మనలో నిమిత్తముగా లేదు.
16. ఎక్కువగా అపేక్షించకుండ/అయాచితంగా ఉన్న కొంత్త జ్ఞానము మరింత గౌరవనీయమగును.
17. ప్రతి మతమందును విలువలు/సుగుణములు నిజమైనవే.

(జవాబుల పారమునకు ఎగారు పేజీ చూడండి)

# శేషప్రశ్న

వచ్చింది తీసుకువెళ్ళి ఆమెకిచ్చి వెనుతిరగబోతుంటే ఆమె కంఠం అతన్ని పిలవేసింది.

'.. ఇప్పుడే మీగురించి మా స్నేహితురాలికి ఫోన్ చేశాను.' అన్నది అనూరాధ ఎప్పటి మందహాసంతో.

అర్థంకానట్లు చూసాడు శేషశాయి.

'...మీరు బుద్ధిమంతులని-ఆ గ్లాని పిల్లోడుకాదని నచ్చచెప్పాను.'

అబ్బ, ఇంత కనిపిస్తుందేమిటి ఈమె— అనుకున్నాడు అతను. నరసింహం మాటలు గుర్తుకువచ్చి ఆమె కళ్ళల్లోకి చూసాడు నిజం! ఆ కళ్ళల్లో అద్భుతమైన ఆకర్షణ వుంది. కాని, ఆమె మంచి హృదయాన్ని నరసింహంలాంటి వ్యక్తులంతా.. అర్థం చేసుకున్నారా?—అన్నది సందేహం.

'ఏమిటలా కళ్ళప్పగించి చూస్తున్నారు. నా మాటలమీద నమ్మకంలేదా?'

'అబ్బే! అదికాదు.'

'మా స్నేహితురాలింట్లో ఒక గది ఖాళీగా వుంది. వాళ్ళనాన్నగారితో ఈవేళ చెప్తుంది. రేపు మీరు వెళ్ళి చేరవచ్చు ఏ సర్టిఫికెట్లు అక్కర్లేదులెండి.' అన్నది ఆమె నవ్వుతూ,

అతని ముఖం వికసించింది. 'మెనీ థ్యాంక్స్!'

'ప్చ్! ఉత్త థేంక్సే నన్నమాట!'

అతను సగ్గుపడిపోయాడు. 'సాయంత్రం మీకు కాఫీ ఎలాగూ వుంది'

ఆమె నవ్వునో వ్రతికలిపాడు అతను ఆ సాయంత్రం ఆఫీసునుంచి బయటకువస్తూ ఆమెకు కాఫీ విషయం గుర్తుచేసాడు శేషశాయి.

'ఊరికినే అన్నాను. మీ రివ్వరని కాదు.' అన్నది ఆమె.

'నే నూరికినే అనలేదు. కోరదగని కోరిక కాదుకదా!'

'సరే, పదండి. నన్ను నిష్ఠూర పెట్టవద్దు.'

హోటల్లో కాఫీ సేవించి బయటపడ్డారు. 'మీరు రేపు గదిలో చేరవచ్చు. ఇంటివారు సహృదయులు. అంతా అనుకూలంగా వుంటుంది.'

'మంచిది. మీ సహాయానికి కృతజ్ఞుడిని'

'మాటిమాటికి అలా అంటే నాకు బాగుండదు ..వస్తా నా!' అని చెప్పి ఆమె వెళ్ళిపోయింది.

ఆమె వెళ్ళినవైపే చూస్తూ నరసింహం మాటలు గుర్తుకువచ్చి ఆలోచనలో పడిన శేషశాయి తన భుజంపై బరువైన చేయి పడేసరికి ఉలిక్కిపడ్డాడు.

రాజారావు! తన ఆఫీసులో మరో గుమాస్తా. ఇంకా బాగా పరిచయం కాని వ్యక్తి అంత చొరవగా భుజంపై చేయివేసేసరికి ఆశ్చర్యపడ్డాడు శేషశాయి

'అయితే గది దొరికిందన్నమాట మీకు.' అన్నాడు రాజారావు.

'ఇంకా లేదు'

'అనూరాధ ఏదో మాశానని చెప్తోంది కదా!'

చాటుగా మాటలు వినే సకులు చాలా వున్నాయన్నమాట!— అనుకున్నాడు శేషశాయి.

'...ఏం జరిగేదీ రేపు చెప్తానండి ఆపైన.'

'తప్పక దొరుకుతుందిలెండి. ఆమెకాశక్తి, యుక్తి వున్నాయి.. నరసింహం మీకు గది చూస్తానన్నాడే - అదంతా ఉత్తదే వాడి బ్రతుక్కి ఆమాత్రం సరపలికూడాను...'

'అసలు మీకీవిషయము ఎలా తెలుసు?'

'నన్ను కర్ణపిశాచి అని అంతా అంటుంటారు నాకు ఏమన్నా బాధలేదుకాని అవసరమైనవాళ్ళకి నే నుపయోగపడుతుంటాను. మధ్యాహ్నం నరసింహం మీతో చెప్పినదంతా నాకు తెలుసు. వాడొక జెలసీఫెలో. వాడికి అందని పువ్వులమీద అసభ్యంగా మాట్లాడతాడు...అనూరాధకు వీడంటే అందుకనే అసహ్యం!'

రాజారావు మాటలు గుంభనగా వున్నాయి. అతని అంతర్యం అర్థంకాలేదు శేషశాయికి.

'...అనూరాధ మిమ్మల్ని వలలో వేసుకుంటుందని—జాగ్రత్తగా వుండమని నరసింహం అన్నాడుకదూ!' అని రెట్టించాడు రాజారావు.

'ఏదో అన్నాడు. ఆయన అభిప్రాయాలు ఆయనవి.' మాటలు త్రుంచేసాడు శేషశాయి.

'అందం, ఆకర్షణ అన్నీ తనలో ఇముడ్చుకున్న అనూరాధను అంత నీచంగా చిత్రించటం నాకు ఏమాత్రమూ ఇష్టం లేదు. ఆమె పూలతోటవంటిది. అందాన్ని

సుమధుర పరిమళాలను అందించి ఆకర్షించటం ఆ తోట లక్షణం. ఆ తోటలో అడుగుపెట్టటమే ఓ అదృష్టం. ఆ మంచి అవకాశాన్ని జారవిడుచుకోవటం అవివేకం. ఏ వయస్సులోని మజా ఆ వయస్సులో ఉండాలి. మీ అదృష్టం—మీపై ఆమెకు సదభిప్రాయం ఏర్పడింది. ఆమె ఆహ్వానాన్ని తిరస్కరించకండి. మిత్రునిగా నా సలహా యిదే! విష్ యు గుడ్‌లక్!' ఆఖరి దమ్ము పీల్చి సిగరెట్ దూరంగా విసిరేస్తూ ఓ చిరునవ్వును విసిరి శేషు ఇంకా ఆశ్చర్యంలో మునిగివుండగానే, 'వస్తా మరి' అంటూ వెళ్ళిపోయాడు రాజారావు

శేషశాయి మనస్సు వికలమైపోయింది తన్నెందుకిలా శకునపక్షులు వెంటాడుతున్నాయో అతనికి అర్థం కావటంలేదు. ఇంపరిచేత మాటలు పడుతున్న అనూరాధపై అతనికి కోపం వచ్చింది...ఇంతలోనే, ఆమె చేసిన సహాయం గుర్తుకువచ్చి ఆమెను అపార్థం చేసుకుంటున్నందుకు తన్ను తాను నిందించుకున్నాడు. ఒక్కరూ తనకు సహాయపడలేదు సరికదా ఆమె మంచితనానికి విపరీతార్థాలు తీస్తున్నారని గ్రహించాడు. పలుగాకుల అసూయారోపణలు పట్టించుకొని ఆమె వ్యక్తిత్వాన్ని తక్కువ అంచనా వేసుకోకూడదని – లోకంతీరు అర్థం చేసుకోవాలని అతను నిశ్చయించుకున్నాడు. అప్పటికతనికి ఉపశాంతి కలిగింది.

ఆ మరునాడు ఆఫీసునుంచి బయటకు వస్తూనే అనూరాధను తీసుకొని తన హోటలు గదికి వెళ్ళాడు శేషశాయి. అక్కడనుంచి అతని సామాను తీసుకొని ఇద్దరూ టాక్సీలో అతని క్రొత్త గదికి చేరారు.

తన స్నేహితురాలు రమాదేవిని అతనికి పరిచయం చేసింది అనూరాధ.

'...పాపం, ఏమీ తెలియని పసివాడు శేషుబాబు. నోట్లో వ్రేలుపెట్టి కొరకమంటే...'

'ఓ సారి పెట్టి చూసావా యేం...' అని నవ్వుకుంది రమాదేవి.

'అమ్మాయిలంటే ఆయనకి భయం.'

'మరి మీ స్నేహమెలా పట్టారు.'

'ఆయన నన్ను పట్టలేదు. నేనే ఆయన్ని పట్టి తెచ్చాను.'

ఇద్దరి పరిహాసాలతో ఉక్కిరి బిక్కిరయ్యాడతను.

# శేషప్రశ్న

'ఏమో బాబూ! ఆయన్ని నీకు అప్పగించి వెడుతున్నాను. ఇక నీదే భారమంతా మరి వస్తానూ!...' అని నవ్వుతూ వెళ్ళిపోయింది అనూరాధ.

* * *

తన జీవితంలో అనూరాధ ప్రవేశించటం ఒక అపూర్వ సంఘటనగా భావించాడు శేషశాయి. ఆమె ప్రతిపలుకులో, కదలికలో - ఏదో ఆకర్షణ కనిపించింది. ఆమె సమక్షంలో అతనికి మాటలే కరవయినాయి. రాజారావు మాటలలోని వ్యంగ్యం భయపెడుతున్నా ఆమె నిజంగా పరిమళభరితమైన పూదోటవంటిదని అతను అంగీకరించకుండ ఉండలేకపోయాడు. ఏ పని చేస్తున్నా ఆమె స్నిగ్ధసౌందర్యం కన్నుల ముందు మిరిమిట్లు గొలుపుతోంది. ఆమెతో గడిపిన క్షణాలు మధురాతి మధురంగా వుంటున్నాయి. ఒక ఉన్మాదావస్థలో పడివున్నాడు శేషశాయి.

ఓనాడు రాజారావు మళ్ళీ పలకరించాడు. నరసింహంనుంచి తప్పించుకున్నా అతని నుంచి దాటిపోవటం శేషశాయికి సాధ్యం కాలేదు.

'...ఏమండీ! నా మాటలు నిజమని ఇప్పటికయినా నమ్ముతారా?'

శేషశాయి గతుక్కుమన్నాడు. 'మీ రనుకునే దేమీ జరుగలేదు.'

'అయితే అదంతా మీ లోపమే ననటంలో సందేహంలేదు. అంతకన్న ఆడది తన మనస్సులోని మాట ఇంకెలా చెప్తుందండీ—అర్థం చేసుకోలేకపోవటం మగవాడి చేతకానితనం కాని...'

శేషశాయి కంగారు పడిపోయాడు. రాజారావు మీద కంఠం వరకు కోపం వచ్చింది—తన స్వవిషయంలో కలగజేసుకుంటున్నందుకు. అయితే, అంతవరకు పూరుకుని ఇప్పుడామాట అనటం తెలివి తక్కువగా వుంటుందని వూరుకున్నాడు.

'ఎలా తెల్సుకోవటం?...' శేషశాయి మాటలు తడబడ్డాయి.

'దారికి వచ్చావు.' అన్నట్లు నవ్వాడు రాజారావు. '...మీ మీద ఎంత ప్రేమ లేకపోతే మీ కోసం తంటాలు పడి మీకో గది ఏర్పాటు చేస్తుంది? నాకు జ్ఞాపకమున్నంతవరకు ఆమె ఇంతగా ఎవరినీ అభిమానించలేదు. అర్థయుక్తంగా చెప్పటం వరకే ఆడది చేయగలదు. ఆపైన అర్థం చేసుకొని అందుకోవటం మగవాడి తెలివితేటలపైన, సామర్థ్యంపైన ఆధారపడి వుంటుంది. బహుశః మీకు ఆడభయమి వున్నట్లుంది.'

శేషశాయి ముఖం సిగ్గుతో ముడుచుకుపోయింది. విచ్చుకుంటున్న వయస్సుపై సమ్మెట పోటులాంటి రాజారావు మాట దెబ్బతీసింది.

'అమ్మాయి లంటే ఆయనకి భయం' అని అనూరాధ రమాదేవితో తన్ను పరిచయం చేసినప్పుడు అన్నమాట గుర్తుకు వచ్చింది. అప్పటి సందర్భానికి అది సరదాగా తీసుకున్నా మొత్తం మీద అంతా తన్ను ఆడవాళ్ళంటే భయపడే వాడిగా పరిగణించటం అతనికి విరాకెత్తించింది.

రాజారావు అభిప్రాయాన్ని మార్చాలన్న పట్టుదల కల్గింది శేషశాయికి 'నాకటువంటి భయాలేం లేవు. సందేహాలు అంతకన్నా లేవు.'

రాజారావు అనుభవజ్ఞునిలా నవ్వాడు. 'మరోలా అనుకోకండి. మీరు చేతకానివాళ్ళనికాదు నా అభిప్రాయం. ఆడదాని మనస్సులో ఒక మగవాడు మెదలడమే అపురూపం. ఆ మగవాడు అది గ్రహించి అమృతకలశాన్ని అందుకోకపోతే ఆమె సదభిప్రాయం – మారిపోయి ఒక అసమర్థునిగా పరిగణించటం జరుగుతుంది. అంతకన్న పరాజయం మరొకటుండదు. అందుకని మీరే ముందడుగు వేయటం మంచిది. నోటితో చెప్పే సందర్భం రాకపోతే కాగితం, కలం ఎలానూ వున్నాయి ... ఈ వయస్సులో చొరవ, ధైర్యం ఉండాలే కాని సాధించుకోవటానికి ఎన్ని మార్గాలు లేవు?... శుభవార్తలు కొంచెం నా చెవిని కూడ వేస్తూండండి. నా సలహా, సహాయం ఎప్పుడు కావల్సివా అందించటానికి నేను సిద్ధంగా వుంటాను. ఓకే...మరి శలవా!'

శేషశాయి గుక్క త్రిప్పుకునే లోగానే రాజారావు నిష్క్రమించాడు.

ఒకసారి సింహావలోకనం చేసుకుంటే చాలవరకు అతని మాటలు నిజమేననిపించాయి శేషశాయికి.

అతని అభిప్రాయాన్ని బలపరిచే సంఘ

కాని ఆ మరువాడే జరిగింది:

ఆ వేళ తన స్నేహితురాలికి పెళ్ళికానుక కొనాలని — షాపింగుకు రమాదేవిని కూడ తీసుకువెడదామని అనూరాధ వచ్చింది.

'మా చెల్లెలు వాళ్ళు వచ్చారు. వాళ్ళతో మా తమ్ముడి గారింటికి వెళ్ళింది. పాపం నువ్వు వస్తావని, నిరుత్సాహపడతావని ఇద యింది' అంది రమాదేవి తల్లి.

'రేపే పెళ్ళి. పోనీ తోడు వస్తుందను కున్నాను. సరేలెండి. నేనే వెళ్తాలిక...' అని చెప్పి బయటకువస్తూ అప్పుడే గదికి తాళం వేసి బయలుదేరిన శేషశాయిని చూసింది అనూరాధ.

ఇద్దరూ పలకరించుకున్నాక, 'నాన్నగారు వూళ్ళో లేరు. నేనూ బజారుకే బయలు దేరాను. నా ఫ్రెండుకు రేపు పెళ్ళి. పెళ్ళి కానుక కొనాలి. మీ సలహా కోరవచ్చునా!' అన్నది ఆమె మందహాసంచేస్తూ.

రాజారావు మాటలు బాగా జీర్ణించుకున్న శేషశాయికి అనూరాధ కోరిక అడది అంది స్తున్న ఆహ్వానంగా తోచింది. సంతోషంగా

'అయితే పదండి'

ఇద్దరూ బస్‌స్టాపువైపు నడిచారు.

'కాని, నాకంత అనుభవం లేదు.'

'నాకున్నది కనుకనా! ఏదో సలహా... మనం చేసినపని ఎంతవరకు మంచిదో ఇత రులు చెప్పినప్పుడున్న తృప్తి దానంటట వలు గదు.'

'మీ రన్నది నిజం!'

చల్లని ఋతుపవనం వీచింది. అనూ రాధ పయ్యెదతో సయ్యాట లాడింది. శేష శాయి క్రీగంటి చూపులు రెపరెపలాడాయి. అతని హృదయం మధురోహలతో మత్తెక్కి పోయింది.

'...అందమైన ఆడవాళ్ళని చూసేసరికి పిల్లగాలికికూడ అల్లరి చేయబుద్ధి వేస్తుంది'

శేషశాయి మాటలకు ఒక్కక్షణం ఆశ్చర్య పోయింది అనూరాధ. 'మీరేనా అలా అన గలిగినది' అన్నట్లు చూసింది. అతడది గుర్తించలేదు. అతని చిరునవ్వు ఆమెకు వింతగా తోచింది. ఆమె వెంటనే మంద హాసం చేస్తూ, 'మీకూ కొంచెం కవిత్వం వచ్చును కుంటాను' అన్నది.

'సౌందర్యమే కవితకు ముఖ్యాధారం. ఆ సమయమేవస్తే ఆపుకుందామన్నా ఆగదు. ఉద్దీపన కల్గించే శక్తి స్త్రీ సౌందర్యంలో ఉన్నది...' అతని మాటలలోని ఉత్సాహం; ఉద్వేగం ఆమెకు అపరిచితంగా ఉన్నాయి. ఆమె ఏదో అనేలోగానే వాళ్ళు బస్సుస్టాపును చేరుకున్నారు.

ఐదు నిమిషాల్లో బస్సు వచ్చింది. కిట కిటలాడిపోతున్నా ఆ రద్దీలోనే త్రోసుకు ఎక్కేసారు ఇద్దరూ. రాణీగంజిలో దిగేసరికి టపటప చినుకులు పడసాగాయి. గబగబా ఒక షాపుని చేరుకున్నారు. పెళ్ళికానుక ఎన్ను కొని డబ్బు చెల్లించి బయటపడేసరికి కొండకు పూర్తిగా చిల్లుపడింది. అర గంట నిలబడినా ఎక్కడా వర్షం తగ్గే సూచన కనపడలేదు.

చుట్టూ పోగయిన జనం తనని ఆకలి కళ్ళతో తినేస్తుంటే ఆమెకు చిరాకెత్తుకు వచ్చింది. తన ఊహలలో తేలియాడు తున్నాడు శేషశాయి.

'అబ్బ వర్షం ప్రాణం తీస్తోంది. ఆటో కాని, టాక్సీకాని దొరికితే బాగుండును' అన్నది అనూరాధ విసుగ్గా.

'అవును' అన్నాడతను.

పావుగంట తర్వాత ఒక ఆటోరిక్షా అక్కడ ఆగింది. ఆమె చెంగున రెండు అంగల్లో దాన్ని చేరుకుంది. శేషశాయి ప్రక్కన నిలబడ్డాడు తటపటాయిస్తూ.

'రండి. కలిసే వెళ్ళిపోదాం. లేకపోతే, తడిసి ముద్దవుతారు' అంది అనూరాధ.

మారుమాట లేకుండా అతడామె ప్రక్కనే కూర్చున్నాడు. రిక్షా ఒక్క కుదు పుతో బయలుదేరింది. సగం తడిసిన బట్టలు వెన్నులోంచి చలిని చేరబిలిచాయి. ఊహిం చని ఆ అనుభవానికి శేషశాయి ఒళ్ళు వేడెక్కిపోయింది. రిక్షా కుదుపులకి ఆమె శరీరాన్ని అనాలోచితంగా తాకుతుంటే అత నికి ఎప్పుడూ అనుభవంకాని గగుర్పాటు కలగసాగింది. ఏదో విద్యుత్తు నరాలను జివ్వు మనిపించింది. అపూర్వమైన అనుభూతి మైకంలా క్రమ్ముకు వచ్చింది.

'హైదరాబాదు చలి మీకింకా అలవాటు కాలేదు' అని నవ్వింది ఆమె.

'ఏదీ అలవాటు కాలేదు.'

'ఇప్పుడు అవుతున్నదిగా. ఈ వూళ్ళో వర్షం ఎప్పుడూ చెప్పిరాదు.'

'నిజం. అందుకనే వింత అనుభవాలు కలుగుతుంటాయి.'

అనూరాధ మాట్లాడలేదు.

'మాట్లాడరేం!'

'మీరేదైనా చెప్పండి. వింటాను.'

'మీతో ఎన్నో చెప్పాలని వుంది.' ఉద్వే గంతో ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని అన్నాడతను.


ఆమె తన చేతిని వెనక్కి తీసుకోలేదు.

'చెప్పండి.'

'మీకు నాపై ఇంత అభిమానం ఎందుకు?'

ఆమె కళ్ళు ఆ చీకట్లో కూడ కాంతి వంతంగా మెరిసాయి. '......మంచివారిని నే నెప్పుడూ అభిమానిస్తాను.'

ఆమె సమాధానం అతనికి తృప్తి కలి గించలేదు. 'నా జీవితంలో ఇంతవరకు మీ



కంటే అపురూపమైన స్త్రీని చూడలేదు.'

ఆమె కిలకిలా నవ్వింది. 'ఏం? నాకు వాల్గ కళ్లు...రెండు వోళ్లు వున్నాయా?'


అతనికీ నవ్వు వచ్చింది. 'అది కాదండీ! మీతో మాట్లాడుతూ వుంటే ఏదో చెప్పరాని ఉత్సాహం, మీ సమక్షంలో అర్థం తెలియని ఆనందం......ఇంకెలా చెప్పాలో తెలియటం లేదు.'

'అదంతా మీరు నాయందు ఏర్పరచుకున్న సదభిప్రాయం వల్ల అనిపిస్తోంది. అంతకు మించి నాలో ఏమీ లేదు.'

తన మనస్సులోని భావోద్వేగాన్ని ఎలా వెలిబుచ్చాలో అతనికి అర్థం కాలేదు. ఇంతలో ఆమె ఇంటిని చేరుకున్నారు. అతని చేతి నుంచి తన చేతిని మృదువుగా విడిపించుకొని క్రిందకు దిగింది అనూరాధ. అప్పటికి కొంచెం వర్షం తగ్గి సన్న సన్నగా చినుకులు పడుతున్నాయి.

'మీరీ పూట మా యింట్లో భోజనం చేసి మరీ వెళ్లండి ...' అని ఆహ్వానించింది ఆమె.

'ఇప్పుడు మీరు శ్రమ పడవద్దు. మరోసారి వస్తాను...' ఆపైన ఆమె మాటలు వినిపించుకోకుండా రిక్షాని పోనివ్వమన్నాడు శేషశాయి. ఆమె ఏదో అన్నది. ఆ మాటలు గాలిలో కలిసిపోయాయి.


'మీనా' డీజల్ ఇంజన్
6 H.P. 650 R.P.M.
ఉత్పత్తిదారులు :—
శ్రీ తిరుమలై ఇంజనీరింగ్ కార్పొరేషన్,
191, శివాజీ ఉద్యమ నగర్,
కొల్హాపూర్, (మహారాష్ట్ర)
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లావారి ఏజెంట్లు కావాలి

# శేషప్రశ్న

ఆ పరిస్థితిలో అతని కా యింట అడుగు పెట్టాలని లేదు. రిక్షాలో తమ మధ్య సాగిన సంభాషణ వల్ల తన మనస్సుని పూర్తిగా విప్పి చెప్పలేకపోయాడు. తనలో కలిగే సంచలనాన్ని నిగ్రహించుకోలేక అనుచితంగా ప్రవర్తిస్తే ఆ తర్వాత ఎటువంటి అపహాస్యాలకు గురి కావల్సి వస్తుందో! ఆ భయం అతన్ని అక్కడ నిలువనీయలేదు. తన మనస్సుని విప్పి చెప్పటానికి కాగితం పై కలం పెట్టక తప్పదని నిశ్చయించుకున్నాడు.

హోటల్లో భోజనం చేసి గదికి వచ్చి తనలో కలిగే సంచలనానికి అనూరాధ ఎలా కారకురాలైనదో వివరిస్తూ ఒక పెద్ద ప్రేమ లేఖ వ్రాశాడు శేషశాయి. అప్పటి కతనికి తృప్తి కలిగింది. ఆ తర్వాత హాయిగా నిద్ర పోయాడు.

ఉదయమే రమాదేవిని అనూరాధ ఇంటి ఎడ్రసు అడిగి ఆ ప్రేమ లేఖని పోస్టులో పంపాడతను. ఎదుటపడి ఇవ్వగలిగే ధైర్యం తనకు లేదని అతనికి తెలుసు. ఆ వేళ తన స్నేహితురాలి పెళ్లికి వెళ్లిన అనూరాధ ఆఫీసుకు రాకపోవటం ఏ తడబాటు లేకుండ చేసింది.

సాయంత్రం ఇంటికి వస్తూనే గుమ్మంలో ఎదురయిన రమాదేవి పలకరించింది. 'ఇప్పటిదాకా మీ మాటే అనుకుంటూ కూర్చున్నాము అనూరాధా, నేనూను.'

శేషశాయి ఒళ్లు గగుర్పొడిచింది క్షణంపాటు. ఇంకా ఉత్తరం అందివుండదు కదా— అన్న విషయం గుర్తుకు వచ్చి స్థిమిత పడ్డాడు.

'ఏమనుకున్నారు?' అని అడిగాడు కుతూహలంగా.

'ఈ వేళ పెళ్లికి వెళ్లి వచ్చింది కదూ! అక్కడ ఎనిమిదేళ్ల బ్బాయిని చూసిందిట. అచ్చు తన తమ్ముడిలా వున్నాడంటుంది పిచ్చిపిల్ల.' అన్నది రమాదేవి.

శేషశాయి ఆశ్చర్యపోయాడు. 'ఆమెకో తమ్ముడున్నాడా?'

'ఉండేవాడు. ఆరేళ్ల వయస్సులో పుష్కరాల్లో తప్పిపోయాడు. ఆ తర్వాత బెంగ పెట్టుకొని తల్లమ్మ పోయింది. తన మూలానే తన తమ్ముడు తప్పిపోయాడని బాధపడుతుంది అనూరాధ. ఆమె కళ్లు ఇప్పటికీ తన తమ్ముడి కోసం అన్వేషిస్తూనే వుంటాయి'

అతని మనస్సెందుకో వికలమైపోయింది. 'ఇప్పుడా పిల్లాడికి ఎంత వయస్సుంటుంది. పేరేమిటి?'

'పేరు శేషగిరి. మీ వయస్సే వుంటుంది. అందుకనే మిమ్మల్ని చూసినప్పుడల్లా...'

అతని గుండెలు దడదడలాడాయి. భూమి గిరగిర తిరుగుతున్నట్లనిపించింది. మనస్సులోని జ్వాలాద్వీపం ప్రజ్వలయింది. ఆపైన రమాదేవి మాటలు ఊహించుకొని కంపించిపోయాడు. '...ఇంక చెప్పకండి. నా కంతా అర్థమయింది. ఆ పిల్లవాడి గుర్తులేమైనా తెలుసా!'

'కుడి భుజం మీద పుట్టు మచ్చ వుందిట చిన్నప్పుడు కుంపటి మీద పడినప్పుడు పొట్టమీద కాలిన మచ్చ వుంది... ఏం, మీరెక్కడేనా చూసారా?' అనగా అడిగింది రమాదేవి.

ఆమె కళ్లల్లోకి చూసి దిగాలు పడిపోయాడు శేషశాయి. అతని మాటలు తడబడ్డాయి 'లేదు...చూస్తాను...చూస్తాను.'

అతడలా పరాకుగా మాట్లాడుతూనే తన గదిలోకి వెళ్లిపోవటం రమాదేవి కాశ్చర్యం కలిగించింది. అతనికెంతో తెల్సివుంటుందనిపించిందామెకు. గుచ్చి అడుగుదామనుకునే లోపల అతను తన గది తలుపులు బిడాయించుకున్నాడు.

ఉదయం అడుగుదామని నిశ్చయించుకొని లోపలికి వెళ్లిపోయింది రమాదేవి.

* * *

ఒక్కో విషయం పరిపూర్ణంగా వెంటనే తెలుసుకోకపోవటంవల్ల విపరీత పరిణామాలకు దారితీయటం జరుగుతూంటుంది. అదే శేషశాయి విషయంలోను జరిగింది.

రాత్రి అడగలేకపోయిన విషయం ఉదయమే అడుగుదామని శేషశాయి గదిని సమీపించింది రమాదేవి. తన ప్రాణసఖి అనూరాధకు సంతోషం కల్గించే సమాచారం అతనిద్వారా కొంత రాబట్టవచ్చని ఆశించింది ఆమె.

కాని, ఆ ఆశ సమూలంగా తుడిచిపెట్టుకుపోయింది. ఎన్నడూ ఊహించని విధంగా ఆమె చేయిజారిపోయింది.

ఎంతసేపు పిలిచినప్పటికీ సమాధానం లేకపోయేసరికి దగ్గరగా వేసివున్న తలుపుల్ని త్రోసి గదిలోకి చూసి కొయ్యబారిపోయింది ఆమె. ఇంటివాళ్లిచ్చిన టేబిలు తప్ప ఆ గదిలో శేషశాయి కాని — అతని వస్తువులు కాని లేవు

ఆత్రుతగా లోపలి కడుగుపెట్టి నలుమూలలా వెదికింది రమాదేవి బల్లమీద పేపర్‌వెయిట్ క్రింద కిటికీలోంచి విసురుగా వచ్చే గాలికి రెపరెపలాడుతున్న ఒక కాగితం మడత కనిపించింది. ఏం జరిగిందో ఆమెకు అర్థమయిపోయింది. దడదడలాడే గుండెలతో వణికే చేతులతో ఆ మడతను విప్పింది ఆమె.

స్నేహశీలి రమాదేవికి—

నమస్సులు.

నేనింత నిర్భాగ్యుడినని, వికృతి శీలినని ఎప్పుడూ అనుకోలేదు రాత్రి మీరు చెప్పిన విషయాలు విన్నాక నేను చేసిన మహాపాపం నన్నెలా వెంటాడబోతున్నదో తెలిసి వచ్చింది

అక్కయ్య ఊహించుకున్నట్లుగా — మీరు భావిస్తున్నట్లుగా నేనే ఆ పుష్కరాల్లో అక్క చేతి వ్రేళ్లను వదిలివేసిన శేషగిరిని — నిర్భాగ్యుడిని. తిరిగి నీచ దృష్టితో ఆమె చేతిని పట్టుకునే దుర్గతి నాకు పట్టింది.

ఒక పల్లెటూరి దంపతులకి దొరికాను నేను సాయిబాబా పర్యవసానమని నా పేరు మార్చి వాళ్ల ఆస్తి కరగిపోయే వరకు నన్ను చదివించి పెద్ద చేశారు. చిన్ననాటి స్మృతులన్నీ మరచి నా అన్నవాళ్లకు దూరమయిన, పెంచిన పెద్దవాళ్లను కోల్పోయిన అనాథుడిగా పెరిగాను_ ఊహించని పరిస్థితుల్లో ఇక్కడకు ఉద్యోగం మీద వచ్చాను.

అక్క నాలో తన అపురూపమైన తమ్ముడిని చూసుకొని అభిమానిస్తే—ఆమె అనురాగాన్ని రంగుటద్దాలలో చూసి విపరీతార్థాలు తీసుకొని ఆమెకు తీరని ద్రోహం తలపెట్టాను.

అక్కయ్య మొన్నరాత్రి భోజనానికి రమ్మని ఇంట్లోకి పిలిచినప్పుడు నేను వెళ్లలేదు నాలో తన చిన్ననాటి తమ్ముని పోలికల్ని చూసుకుంటున్న అక్క ధైర్యం చేసి నన్ను ఎప్పుడూ అడుగలేదు. మీరయినా ఈ విషాదగాథ గురించి నా వద్ద ప్రస్తావన తెచ్చి వుండలేదు. ఇందులో ఏది జరిగినా నిజం నాకెప్పుడో తెల్సిపోయి వుండేది.

ఏ అక్క విషయంలోను ఏ తమ్ముడు చేయలేని దారుణమైన పనిచేసాను. నీచాతినీచమైన పనిచేసాను. అసూయాపరుని సలహా విన్నాను. ఇంగిత జ్ఞానం కోల్పోయి అక్కయ్య చూపే అభిమానాన్ని అపార్థం చేసుకున్నాను. 'నా అక్కయ్య' అని పిలుచుకోవల్సిన ఆ అమృతమూర్తికి తమ్ముడుగా వుండదగని నేను ప్రేమ లేఖ వ్రాసాను రమాదేవి! ఇంతకంటె పాపకృత్యం మరొకటి వుంటుందా?

తెల్లవారేసరికి నా పాపం బద్దలవుతుంది. పోస్టులో అక్క నా ఉత్తరం అందుకొని గుండెలు పగిలేలా విలపిస్తుంది. ఆమె మనస్సు విరిగిపోతే ఆమె జీవితమే దుఃఖభరిత మౌతుంది అలా కాకూడదు. మీరొక్కరే అది జరక్కుండా చూడగలరు. ఆమె ఆఫీసుకు వెళ్లగా చూసి ఎలాగో మీరా ఉత్తరం అందుకొని నిప్పు పెట్టి కాల్చివేయండి.

ఇటువంటి తమ్ముడు తిరిగి కనిపించాడని ఆమెకు చెప్పకండి.

అక్కయ్య అమృత హృదయం నా తప్పులు క్షమించి ఆదరిస్తుందని తెల్సినా ఆత్మవంచన చేసుకోలేక...ఈ ముఖాన్ని జన్మనిచ్చిన తండ్రికి చూపలేక దూరంగా వెళ్లిపోతున్నాను.

కొన్నేళ్లు దగ్గరమయినంత మాత్రాన సహోదరిని గుర్తించలేని ఈ జీవితానికి అర్థమేముంది? ఇంగితజ్ఞానం కలిగించే శక్తి రక్త సంబంధంలో లేకపోవటం ఎలా జరిగింది? ఈ పాపానికి శిక్షేమిటి?

ఈ ప్రశ్నలకు నాకు సమాధానం దొరకలేదు. అందుకనే నేను వెళ్లిపోతున్నాను.

క్షమించమని అడగటానికయినా నోరు రాని బలహీనుడిని.

ఈ విషయం మీ మనస్సులో ఉంచుకోండి నా కోరిక నెరవేర్చి నన్నా పాపం నుంచి రక్షించండి. శలవు.

తోడబుట్టినా అపరాధ తమ్ముడు కాలేకపోయిన నిర్భాగ్యుడు

—శేషశాయి.

